www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం 3, జూలై 2024 పేజీలు : 4

# సమస్య ఏదొచ్చినా సత్వర చర్యలు



- భూముల అన్యాక్రాంతాన్ని సహించం...
- రైతు భరోసా, సాగు విత్తనాలపై పలు సూచనలు..
- గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా...
- కొత్తగా ఆరు సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాలు చూపాలి ..
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయండి..
- వివిధ శాఖల అధికారులతో వేర్వేరు సమీక్షల్లో మంత్రి పొంగులేటి
- ప్రజలకు ఇబ్బంది కలగనీయొద్దని ఆదేశాలు..

2లో..



# సీతారామతో సస్యశ్యామలం..!



- వచ్చే ఏడాదిన్నర సంవత్సరాల్లో సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా ప్రభుత్వం కార్యాచరణ
- రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సీతారామ ప్రాజెక్టు పనులు వచ్చే ఒకటిన్నర సంవత్సరాల్లో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళ వారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం తిప్పిరెడ్డిగూడెం, దమ్మాయిగూడెం, జీరోలు, కూసుమంచి మండలం పోచారం, నర్సింహులగూడెం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్, టన్నెల్ నిర్మాణ పనులను తనిఖీలు చేశారు. పూర్తయిన పనులు, ఇంకనూ చేయాల్సిన పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆనాడు వైఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రూ. 2500 కోట్ల అంచనాలతో సుమారు 2.75 లక్షల ఎకరాల సాగులోకి తేవాలని చేపట్టినట్లు తెలిపారు. ఆ ప్రభుత్వం పనులు చేపట్టి, 50 శాతం డబ్బులు ఖర్చు పెట్టగా, తదుపరి ప్రభుత్వం మారి, వచ్చిన గత ప్రభుత్వం రీడిజైన్ పేరుతో, ఆ ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి, 18 వేల కోట్లకు అంచనాలు పెంచి, 8 వేల కోట్లు ఖర్చు పెట్టినను ఒక్క ఎకరానికి నీరందించలేదన్నారు. ప్రభుత్వం రాగానే ప్రాజెక్టు పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు, మొదటి లిఫ్ట్ వెట్ రన్ చేపట్టినట్లు, రెండో లిఫ్ట్ వెట్ రన్ అతిత్వరలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు.

• ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)

2లో..

## సంపూర్ణ అభియాన్‌ను
# విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్ : నీతిఆయోగ్ ఆస్పిరేషనల్ జిల్లా, ఆస్పిరేషనల్ మండలం కార్యక్రమం లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయం లోని సమావేశ మందిరం లో సంబందిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, పౌష్టిక ఆహారం ,వ్యవసాయం, సామాజిక అభివృద్ధి తదితర అంశాలలో జిల్లా, గుండాల మండల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాలలో అభివృద్ధిని మిగతా2 లో..

# పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచే దిశగా చర్యలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్: మంథని పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మంథని పట్టణంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు, నర్సరీ, పట్టణంలోని అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. అనంతరం మంథని పురపాలక శాఖ కార్యాలయంలో పట్టణ పారిశుద్ధ్య , అభివృద్ధి, గ్రీనరీ పనులపై మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ మిగతా2 లో..

# రైతు ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్) ఖమ్మం: రెవెన్యూ ఆఫీసులు చుట్టూ తిరుగుతూ ఆత్మహత్య చేసుకున్న చింతకాని మండలం పొద్దుటూరు గ్రామ రైతు బోజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్య పై సమగ్ర దర్యాప్తు జరపాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో ప్రభాకర్ మృతదేహాన్ని సిపిఎం, మిగతా2 లో..

## ఎంపీటీసీ, మాజీ సర్పంచ్‌కు ఘనంగాసన్మానం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 2:** మండలంలోని అశ్వరావుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూరుగొండ స్వామి ఆధ్వర్యములో ప్రజాప్రతినిధులకు ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ తూముకుంట్ల సురేందర్ రెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నామల బుచ్చయ్య మాజీ ఎంపీపీ దాసరి అనిత, నిమ్మ రాంరెడ్డి, కుర్ర రాజు అంబటి రాజమౌళి సుల్తాన్ వీరారెడ్డి,రాగుల వెంకటరెడ్డి, కుర్ర పర్శరాములు, ఖాజా పాషా, గాజుల రామయ్య, జూలూరి వేణు, తోట కూరి రాజు, పర్శరాములు, రాములు ఎల్లస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత సమగ్రత కోసం పోరాడిన మహానీయుడు శ్యాం ప్రసాద్



**జ్యోతి నగర్ జులై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** దేశ సమగ్రత ఐక్యత సౌభ్రాతృత్వం కోసం కృషిచేసి పోరాడిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ మహా నాయకుడు అని జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్ క్యాతం వెంకటరమణ అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజున ఎన్టిపిసి మూడవ డివిజన్ పరిధిలోని జంగాలపల్లి ప్రభుత్వ పాఠశాల తో పాటు అంగన్వాడి పాఠశాలలో మొక్కలు నాటారు శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఒకే దేశం ఒకే ప్రధాని ఒకే జెండా ఒకే విధానం అమలు చేయడం కోసం తన ప్రాణాలు సైతం అర్పించిన మహా నాయకుడు అని అన్నారు ఈ సందర్భంగా ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కుమ్మరి నరేష్ మిట్టపల్లి సతీష్ కుమార్ ఈదునూరి చిరంజీవి జంగాలపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం నంద రమేష్ ఉపాధ్యాయులు సాబీర్ శేషారత్నం తో పాటు ఆంజనేయులు గణేష్ లక్ష్మణ్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు .వంగపల్లి దీక్షను విజయవంతం చేయండి

## కరపత్రాన్ని ఆవిష్కరణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 02(అక్షరం న్యూస్):** ఎస్సీ ల వర్గీకరణ అంశాన్ని జాప్యం చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 7న టి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందిరా పార్క్ వద్ద వంగపల్లి శ్రీనివాస్ చేస్తున్న దీక్షను విజయవంతం చేయాలని హన్మకొండ జిల్లా టి ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి పిలుపునిచ్చారు. మండలంలోని ముల్కనూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం వంగపల్లి దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేస్తామనే రాజకీయ పార్టీల మాటలు నమ్మి మోసపోయామని, పార్లమెంట్ సమావేశాలు నడుస్తున్న బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు సభలో ప్రవేశపెట్టలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ జాప్యానికి నిరసనగా ఈనెల 7 న ఇందిరా పార్క్ వద్ద టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ చేపట్టనున్న దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్ముల నగేష్, నాయకులు మాడుగుల అశోక్, మాడుగుల ప్రభాకర్, గడిపే మొగిలి, కొమ్ముల రవీందర్, అంబాల బక్కరాజు, గడిపే రమేష్, తాళ్లపల్లి అశోక్, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితో పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ఏడాది పూర్తి..







**- పాదయాత్రతో బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన భట్టి విక్రమార్క..**

**- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు కీలక ఘట్టంగా పాదయాత్ర..**

**ఖమ్మం/తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్):** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు నేటితో ఏడాది పూర్తి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో నాడు సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క తన పాదయాత్రను మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి నుంచి ప్రారంభమైన పాదయాత్ర జులై 2న ఖమ్మం నగరంలో ముగిసింది. నాడు నిరాశలో నిండిన కాంగ్రెస్ పార్టీ కేడర్ లో భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొత్తంగా 109 రోజులు పాటు కొనసాగింది. సుమారు 700కు పైగా గ్రామాల మీదుగా భట్టి విక్రమార్క 1364 కిలోమీటర్లు నడిచారు. పాదయాత్ర మొత్తంగా 17 జిల్లాల్లో 36 నియోజకర్గాల మీదుగా కొనసాగింది. ఈ పాదయాత్రలో 100కు కార్నర్ మీటింగ్స్, మంచిర్యాల, జడ్చెర్ల, ఖమ్మంలలో భారీ బహిరంగ సభలు జరిగాయి. మంచిర్యాల సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఖమ్మం బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యతిథులుగా హాజరయ్యారు. అప్పటి వరకూ ఎవరూ వెళ్లడానికి సాహసించని మరుమూల గ్రామాలు, కొండల్లో, అడవుల్లో నివాసముండే ఆదివాసులు గూడాలు, గిరిజన తాండాల ప్రజలను భట్టి విక్రమార్క ఈ పాదయాత్రలో కలిసి వారికి బాధలను కష్టాలను తెలుసుకోవడం విశేషం. ఈ పాదయాత్రలో ప్రధానంగా నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం, స్వరాష్ట్ర సాధనలో ప్రాణాలను అర్పించిన అమరుల ఆశయాల గురించి అడుగడుగునా ప్రజలతో చర్చించడం.. వారినుంచి వచ్చిన సానుకూల స్పందన.. నిన్నటి శాసనసభ ఎన్నికల్లో ప్రస్ఫుటంగా కనిపించింది. గత ఏడాది డిసెంబర్ లో జరిగిన సార్వత్రిక శాసనసభ ఎన్నికల్లో.. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సాగిన మొత్తం 36 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ 26 చోట్ల ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ గెలుపులో భట్టి విక్రమార్క పాదయాత్ర ఎంత కీలకంగా మారిందో చెప్పేందుకో ఈ గణాంకాలే పెద్ద నిదర్శనం. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సీఎల్పీ నాయకుడిగా భట్టి విక్రమార్క.. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు గదులు ఇందిరమ్మ ఇల్లు, పోడు భూముల అంశం, ధరణి సమస్యలు, పేదలకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలండర్, ఆరోగ్య శ్రీ విస్తరణ సహా పలు అంశాలపై స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి అమలుకు చిత్తశుద్ధితో నేడు కృషి చేస్తున్నారు. ఏదేమైనా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ఆశించినదానికంటే మెరుగైన ఫలితాలను సాధించి పెట్టింది.

# తల్లాడ మండల ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలి

**- తల్లాడ ప్రాథమిక వైద్యాధికారి రత్న మనోహర్**



**ఖమ్మం/ తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి నీటి కలుషితం జరిగి అతిసార వ్యాధి అనగా వాంతులు విరోచనాలు సంభవించే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలందరూ మంచినీటిగా కాచి చల్లార్చిన నీటిని, క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. అతిసార వ్యాధి సోకిన వారిలో వాంతులు నీళ్ల విరోచనాలు కావటం, మగతగా ఉండటం, అధికంగా దాహం వేయటం ,ఎక్కువ సార్లు శ్వాస తీసుకోవడం, నోరు పొడి బారటం మొదలగు లక్షణాలు వల్ల ప్రజలు బలహీనపడి అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి అతిసార వ్యాధి రాకుండా ఉండాలంటే ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తాగునీటిగా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలని పాచిపోయిన సరిగా ఉడకని ఆహార పదార్థాలు తినవద్దని ,,ఆహార పదార్థాలుగా వేడిగా ఉన్న వాటిని మాత్రమే తీసుకోవాలని ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలని తెలిపారు. ఎవరికైనా వాంతులు, విరోచనాలు అయితే ఇంటి లోపల దొరికే ద్రవపదార్థాలు మజ్జిగ ,నిమ్మరసం, పంచదార ఉప్పు కలిపిన ద్రావణం మరియు ఆరోగ్య కేంద్రాలు ఆశా కార్యకర్తల వద్ద ఉండే ఓఆర్ఎస్ ద్రావణాన్ని, జింక్ మాత్రలను తీసుకోవాలని వెల్లడించారు. ఈ విధంగా తీసుకున్న తగ్గకపోతే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వచ్చి చికిత్స పొందాలని తెలియజేసినారు. అదే విధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో ఉండే ఖాళీ కుండలు, జాడీలు, సీసాలు, టైర్లు ,తాగి పడేసిన కొబ్బరి బొండాలు మొదలైన వాటిలో నీరు చేరడం వల్ల డెంగ్యూ వ్యాధిని కలగజేసే దోమల యొక్క వృద్ధి పెరుగుతుందని తెలియజేశారు. ఈ దోమల వృద్ధిని అరికట్టాలంటే ఇంటి పరిసరాలలో ఉన్న నీటితోట్లు గాబులు ఖాళీ సీసాలు కూలర్లు టైర్లలో నిల్వ ఉన్న నీటిని శుభ్రంగా తొలగించాలని తెలియజేశారు .ఈ సమావేశంలో సిహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, భద్రమ్మ , పల్లె దవాఖాన వైద్యులు,ఏఎన్ఎం లు, ఎం.ఎల్.హెచ్.పి లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు

**- మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 02/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీలో వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు వ్యాపించకుండా చరర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం రాబోయే సీజనల్ వ్యాధుల గురించి డెంగ్యూ మలేరియా అనే వాటిని ఎలా అరికట్టాలని దానిపైన మన రూరల్ హెల్త్ సెంటర్ అధికారులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. వర్షాకాలం కావున వ్యాధులు విజృంభించే అవకాశం ఉందన్నారు. ప్రజల్లో మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మున్సిపల్ సానిటరీ జవాన్లు, ఆశా వర్కర్లు సిస్టర్లు అందరూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, పిహెచ్ఎన్, ఎంపీహెచ్ఓ, సూపర్వైజర్లు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ సెంటర్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# దిద్దుపుడి రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోవాలి

**- ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్లకు కారకుడు ప్రభుత్వ ఉద్యోగి..**
**- వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్ట్రేషన్లు పట్ల కౌన్సిలర్ సురేష్ ఆగ్రహం..**




**ఖమ్మం/వైరా జూలై 2 (అక్షరంన్యూస్):** వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న తప్పుడు రిజిస్ట్రేషన్లు పై వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు దిద్దిపూడి కౌన్సిలర్ గుడిపుడి సురేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కౌన్సిలర్ గుడిపూడి సురేష్ మీడియాతో మాట్లాడుతూ దిద్దిపూడి గ్రామంలో ప్రభుత్వ భూములను ఇష్టానుసారంగ వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారని, రిజిస్ట్రార్ ఎలాంటి ఇంటి నెంబర్ ఉన్న మేము ఏదైనా రిజిస్ట్రేషన్ చేస్తాము అది ప్రభుత్వ భూమి గానీ ఏ భూమేనా అని చెప్పడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. గ్రామంలో ఎలాంటి దృవపత్రాలు లేకుండా ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై రిజిస్ట్రేషన్ చేసిన వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తా .అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు మరియు మంత్రుల దృష్టికి కూడా ప్రభుత్వ భూముల తప్పుడు రిజిస్ట్రేషన్లు వ్యవహారం తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములు కాపాడటానికి గత ప్రభుత్వంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తుంది. గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగి ఈ భూముల రిజిస్ట్రేషన్ లో కీలకంగా వ్యవహరించాడని తెలిపారు. అధికారులు జోక్యం చేసుకొని దిద్దిపూడి గ్రామంలోని ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ పై చర్యలు తీసుకొని తప్పుడు రిజిస్ట్రేషన్ లకు కేంద్రంగా పలుమార్లు పదే పదే తప్పులు చేస్తున్న డాక్యుమెంట్ రైటర్ ల పై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని తప్పుడు రిజిస్ట్రేషన్ లకు చేస్తున్న అధికారులను కూడా సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ సురేష్ అన్నారు.

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 02/ అక్షరం న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర యువమోర్చ మీడియా కో ఆర్డినేటర్ కుక్కునూరి కిరణ్ చారి అన్నారు. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ గౌడ్ అధ్యక్షతన రాజేంద్రనగర్ అసెంబ్లీ యువమోర్చ నాయకులతో కలిసి రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రాములుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎనిమిది నెలలైనా యువతను పట్టించుకోవట్లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, పోలీసు కానిస్టేబుల్ నియామకాల పరీక్షలు వెంబడే నిర్వహించాలన్నారు. నిర్వహించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు రాస్తా రోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, యువమోర్చా సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాధ విజయ్ కుమార్, కొంగల్ల నవీన్, వినయ్ రెడ్డి, పందు యాదవ్, సాయి యాదవ్, బాలకృష్ణ, రాహుల్ రెడ్డి, టీ రాజకుమార్, రామకృష్ణ, ప్రభుదాస్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు బిజేపీ ఆధ్వర్యంలో ధర్నా



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 2:** నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ పి.యుగేందర్ కు వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేషం యాదవ్ మాట్లాడుతూ గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని. 25 వేల టీచర్ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీని నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఉధృతంగా అందోళనలు చేపడతావ దీని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, మర్కాల వెంకట రెడ్డి, రంజిత్, వాసుదేవ రెడ్డి, గాదె ఉపేందర్, కిషన్, రాజు, రాజ్ కుమార్, బిక్షపతి, ఉదయ్, రజనీకాంత్, యాకుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ అభివృద్ధే ధ్యేయం : మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 02/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఉన్న రిజర్వాయర్ల అభివృద్ధికి తన వంతు చొరవ చూపుతానని కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మూసిలో నిర్మిస్తున్న పైప్లైన్ పనులను మేయర్ లతా ప్రేమ్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పోరేషన్లో చేపడుతున్న అభివృద్ధిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు పనులను త్వరగా పనిని పూర్తి చేసి కొత్తగా నిర్మించినటువంటి రిజర్వాయర్లు గంధం గూడ, బైరాగిగూడలో నిర్మిస్తున్న రిజర్వాయర్స్ కి సప్లై ని వీలైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారి ఎల్లమయ్య, మెగా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 02/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడినా తన దృష్టికి తీసుకురావాలని మున్సిపాలిటీ ఛైర్మన్ మైలారం నాగపూర్ణ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు ఖానాపూర్‌లో స్థానిక కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డితో కలిసి పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ కంపౌండ్ వాల్, బాత్‌రూం, అంగన్‌వాడీస్కూల్, కమ్యూనిటీ హాల్, బుల్కాపూర్ నాలాలను సందర్శించారు. ఈ సందర్భంగా సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్, ఆఫీసర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు , డ్రంక్ అండ్ డ్రైవ్





**జ్యోతి నగర్ జులై 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) ఆదేశాల మేరకు రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జోన్, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల తనిఖీలలో ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై, షీ టీమ్, డయల్ 100 గురించి మరియు వివిధ నూతన చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ అవగాహన కల్పించడ%శీ% జరిగింది.లి

## ఇక నుంచి ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ..

**ఖమ్మం/ తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్) హైదరాబాద్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఇక నుంచి ఆన్ లైన్ లో స్వీకరించనున్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ను రూపొందించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వెబ్ సైట్ ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పెట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఈ వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖ ను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తు దారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్ ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ ఎఫ్ అప్లికేషన్ ను ఆమోదించి చెక్ ను సిద్ధం చేస్తారు. చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్ ను ముద్రిస్తారు. దీని వల్ల చెక్ పక్కదారి పట్టే అవకాశం ఉండదు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్ లను స్వయంగా దరఖాస్తుదారులకు అందజేస్తారు. ఈ నెల 15 తర్వాత సీఎంఆర్ఎఫ్ ధరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. https//cmrf.telangana.gov.in సైట్ లో దరఖాస్తు అందుబాటులో ఉంటుంది.